మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకే ఆసరా

● సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

చీమకుర్తి: మహిళలు ఆర్థికంగా ఎదిగి వారి కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరుచుకునేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నగదు అందిస్తున్నారని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. బుధవారం సంతనూతలపాడులో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా మూడో విడత నగదు చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే టీజేఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంతనూతలపాడు మండలంలోని మొత్తం 1,013 గ్రూపులకు వైఎస్సార్ ఆసరా మూడో విడత ద్వారా రూ.9.66 కోట్లను మహిళల వ్యక్తిగత ఖాతాల్లో ప్రభుత్వం జమచేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు మండలంలో మూడు విడతల్లో కలిపి రూ.28.96 కోట్లు అందించినట్లు తెలిపారు. ఇంత పెద్ద మొత్తాలలో గతంలో ఏ ప్రభుత్వాలు మహిళలను ఆదుకోలేదన్నారు. సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులందరూ రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావాలని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ, ఎంపీపీ బీ విజయ, దుంపా యలమందారెడ్డి, స్థానిక సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.


వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్ద పీట


మాట్లాడుతున్న చుండూరి రవిబాబు

● వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చుండూరి రవిబాబు

ఒంగోలు రూరల్: మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చుండూరి రవిబాబు అన్నారు. మండలంలోని యరజర్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా 3వ విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ తమ్మిశెట్టి రాములమ్మ అధ్యక్షతన కార్యదర్శి రామకృష్ణ కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ సమావేశంలో చుండూరి రవిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని పేర్కొన్నారు. పథకాలన్నీ మహిళలకే వర్తించేలా అమలు చేస్తోందన్నారు. మహిళా సంక్షేమమే వైఎస్సార్ సీపీ అజెండా అని, రాష్ట్ర మంత్రివర్గంలో సైతం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు అధిక శాతం టికెట్లు ఇచ్చి గెలిపించారన్నారు. ఒంగోలు ఏపీఎం గోపినాథ్ మాట్లాడుతూ ఒంగోలు మండలానికి 5 కోట్ల 20 లక్షల రూపాయల నిధులను 3వ విడత ఆసరా పథకానికి విడుదల చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లికార్జునరెడ్డి, మాజీ ఎంపీపీ రాధా పండేలా, వైఎస్సార్ సీపీ నాయకుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ జాజుల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల

మద్దిపాడు: ఐసీడీఎస్ మద్దిపాడు ప్రాజెక్టు పరిధిలోని మద్దిపాడు, సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల్లో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల పోస్టులకు అర్హులైన అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ మద్దిపాడు ప్రాజెక్టు అధికారిణి ఇవాంజిలిన్ ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్ల పోస్టులకు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, హెల్పర్ల పోస్టులకు 7వ తరగతి పూర్తి చేసి ఉండాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థినుల వయసు 01/01/2023 నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల్లోపు ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ నోటిఫైడ్ కేంద్రాలకు దరఖాస్తు చేసుకోవడానికి వయోపరిమితి అభ్యర్థినులు లేని పక్షంలో 18 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల్లోపు వారిని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటగిరి, వికలాంగులకు కేటాయించిన పోస్టుల నియామకాలకు రోస్టర్ ప్రకారం ప్రకటించిన ఖాళీలకు సంబంధిత అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. దరఖాస్తులను ఏప్రిల్ 17వ తేదీలోపు ఐసీడీఎస్ ప్రాజెక్టు, మద్దిపాడు కార్యాలయంలో స్వీకరిస్తామని తెలిపారు.

పోస్టుల వివరాలు...

మద్దిపాడు మండలంలోని గుండ్లాపల్లిలో 2వ అంగన్‌వాడీ కేంద్రంలో ఒక వర్కర్ పోస్టు (ఓసీ), నందిపాడు మినీ అంగన్‌వాడీ కేంద్రంలో ఒక వర్కర్ పోస్టు (ఎస్సీ), ఏడుగుండ్లపాడు-1లో ఒక హెల్పర్ (ఓసీ), మారెళ్లకుంటపాలెంలో ఒక హెల్పర్ (ఎస్సీ), బూరేపల్లిలో ఒక హెల్పర్ (ఓసీ), ఎస్ఎన్ పాడు మండలంలోని కేవీ పాలెంలో ఒక హెల్పర్ (ఎస్సీ), మద్దులూరు-1లో ఒక హెల్పర్ (ఎస్సీ), పేర్నమిట్ట-4లో ఒక హెల్పర్ (బీసీ-ఏ), నాంచారెడ్డిపాలెంలో ఒక హెల్పర్ (ఓసీ), బీ మాచవరంలో ఒక హెల్పర్ (ఎస్సీ), బొడ్డువానిపాలెంలో ఒక హెల్పర్ (ఎస్సీ), చంద్రపాలెంలో ఒక హెల్పర్ (బీసీ-ఏ), మైనంపాడు-1లో ఒక హెల్పర్ (ఓసీ), ఆర్ఎల్ పురంలో ఒక హెల్పర్ (ఎస్సీ), సంతనూతలపాడు-4లో ఒక హెల్పర్ (బీసీ-ఏ), చీమకుర్తి మండలంలోని గాడిపర్తివారిపాలెంలో అంగన్‌వాడీ వర్కర్ (బీసీ-డీ), బూసరపల్లిలో ఒక హెల్పర్ (ఎస్సీ), దిన్నేపురంలో ఒక హెల్పర్ (బీసీ-డీ), సూర్యనగర్‌లో ఒక హెల్పర్ (ఓసీ), కంభంపాడులో ఒక హెల్పర్ (బీసీ-బీ), కొత్తపాలెంలో ఒక హెల్పర్ (ఓసీ), మైలవరంలో హెల్పర్ (ఎస్సీ), రామచంద్రాపురంలో హెల్పర్ (ఎస్సీ) పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో కోరారు. సర్టిఫికెట్ల ఆధారంగా ప్రాధాన్యతా మార్కులు ఉంటాయని ఆమె తెలిపారు.

మోహినీ అలంకరణలో దర్శనమిచ్చిన రఘునాయకుడు

నాగులుప్పలపాడు: శ్రీరామనవమిని పురస్కరించుకుని చదలవాడలో రఘునాయకస్వామి 235వ వార్షిక కల్యాణోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో 6వ రోజైన బుధవారం రాత్రి స్వామివారు మోహినీ అలంకరణలో గ్రామంలో ఊరేగారు. ఆలయ పండితులు స్వామి వారికి వేదమంత్రాల నడుమ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆలయ ఈవో అనీల్‌కుమార్, గ్రామ పెద్దలు గుడూరి రాంబాబు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.


మోహినీ అలంకరణలో ఊరేగుతున్న రఘునాయకస్వామి